


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

చిత్తూరు తిరుపతి

శుక్రవారం 16 మే 2025




# ప్రభుత్వ భూములకు రక్షణేదీ..?

కబ్జాకు గురవుతున్న చెరువులు

సెంటు భూమి కూడా వదలని అక్రమార్కులు

పుంగనూరుకు పొంచి ఉన్న వరద ముప్పు...?

**పుంగనూరు, మేజర్‌న్యూస్:**

రెవెన్యూ పంచాయతీ అధికారులు ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్న పట్టించుకోవడం లేదు. ప్రజలు కట్టిన పన్నులను జీతాల రూపంలో తీసుకుంటూ ప్రభుత్వ భూములను రక్షించడంలో విఫలమవుతున్నారు పుంగనూరులో రాజకీయ నాయకులతో రెవెన్యూ అధికారులు మిలాఖత్ అయి ఇంటి దొంగలుగా మారుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భూ అక్రమదారులపై బీజేపీ నేతలు పైఅధికారులకు సమాచారం కూడా ఇచ్చినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలు కలుగుతున్నాయి. భావితరాల బాగు కోసం సహజ సిద్ధంగా ఏర్పాటుచేసిన చెరువులు కనుమరుగవుతున్నాయి. అక్రమార్కులు సెంటు భూములు కూడా వదలకుండా చరబట్టి సొమ్ము చేసుకుంటున్నారు. తాజాగా జే.టౌన్ ఎదురుగా పెంచుపల్లికి పోయే దారిలో చెరువు ఆక్రమణకు గురైందిఈ ఆక్రమాలు



తొలగించకుంటే రానున్న వర్షాకాలంలో వరద ముప్పు ఏర్పడే ప్రమాదం పొంచి ఉంది. వంక మధ్యలో పూర్వ కాలంలో పలుచోట్ల చెక్ డ్యాంలు, కాజ్‌వేలు ఏర్పాటు చేసి వర్క్‌షాప్ నీరు చెరువులోకి రావడానికి అనువుగా తీర్చిదిద్దారు. ప్రస్తుతం ఈ ప్రాంతాలను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారు. ఇలాంటి పరిస్థితి


మిగతా 8లో




## గృహ నిర్మాణాలను వేగవంతం చేయండి

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:**

ప్రధానమంత్రి గ్రామీణ ఆవాస్ యోజన పథకం కింద జిల్లాలో ప్రభుత్వం మంజూరు చేసిన గృహాలలో రూఫ్ లెవెల్, రూఫ్ క్యాస్ట్ లెవెల్‌లో ఉన్న గృహ నిర్మాణాలను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ పిడి గోపాల్ నాయక్‌ను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వం ద్వారా మంజూరు చేసిన గృహాల నిర్మాణ పనుల పురోగతిపై గురువారం హౌసింగ్, డ్వామా, డిఆర్డిఏ పీడీలతో కలెక్టర్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రధానమంత్రి గ్రామీణ ఆవాస్ యోజన పథకం కింద చేపట్టిన గృహ నిర్మాణాలలో రూఫ్ లెవెల్, రూఫ్ కాస్ట్ లెవెల్‌లో ఉన్న గృహాలను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి ఇంజినీరింగ్ అసిస్టెంట్ ఇంటి నిర్మాణాల పురోగతిని తరచూ పరిశీలించాలన్నారు. ప్రతి మండలంలో ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు రూఫ్ లెవెల్, రూఫ్‌లెవెల్ కాస్ట్‌లో ఉన్న గృహాల నిర్మాణాలను పూర్తి చేసేలా ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లకు, వార్డ్ అమినీటి సెక్రెటరీకి లక్ష్యాలను నిర్దేశించాలన్నారు. పూర్తయిన గృహ నిర్మాణాలకు సంబంధించి బిల్లుల చెల్లింపు వేగవంతంగా జరుగుతున్నదని, పెండింగ్ బిల్లులను ఇంజినీరింగ్ అసిస్టెంట్ల ద్వారా త్వరగా అప్‌లోడ్ చేయాలన్నారు. ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్‌లు యాక్టివ్ బెనిఫిషియారీలను గుర్తించాలని, బెనిఫిషియారీల ఫోన్ నెంబర్‌లను సేకరించి గృహ నిర్మాణ స్థితిగతులను కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షించాలన్నారు. గృహ నిర్మాణాలకు రెండు రోజులలో 10 గ్రామాలను పరిశీలించి మెటీరియల్ కాంపొనెంట్ కింద ఉపాధి హామీ ద్వారా చేపట్టే పనుల వివరాల నివేదిక డ్వామా పిడి సమర్పించాలని, 90 రోజుల పని దినాల లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. అర్హులైన లబ్ధిదారులకు గృహ నిర్మాణాల పూర్తికి స్వయం సహాయక సంఘాల ద్వారా అదనపు ఆర్థిక సహాయం అందించేలా డిఆర్డిఏ పిడి చర్యలు చేపట్టాలన్నారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో డ్వామా, డిఆర్డిఏ పిడిలు రవి కుమార్, శ్రీదేవి, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఏపిఓలు, హౌసింగ్ ఈఈ, డిఈ, ఏఈలు, ఇంగినీరింగ్ అసిస్టెంట్లు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

### గ్రామీణ , పట్టణ స్థానిక సంస్థల ప్రతినిధులతో

## 16వ ఆర్థిక సంఘం సభ్యులు సమావేశం

స్థానిక సంస్థల అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని 16వ ఆర్థిక సంఘం సభ్యులును కోరిన గ్రామీణ , పట్టణ స్థానిక సంస్థల ప్రతినిధులు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** స్థానిక సంస్థల మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని 16వ ఆర్థిక సంఘం సభ్యులు అయిన సౌమ్య కంటి ఘోష్‌ను కోరిన గ్రామీణ ప్రాంతాల స్థానిక సంస్థల ప్రతినిధులు, పట్టణ స్థానిక సంస్థల ప్రతినిధులు. గురువారం స్థానిక తాజ్ హోటల్‌లో పట్టణ స్థానిక సంస్థల అబివృద్ధి పనులలో భాగంగా శానిటేషన్, రోడ్లు, తాగు నీరు, డ్రైనేజీ మొదలగు అంశాలపై గ్రామీణ ప్రాంతాల స్థానిక సంస్థల ప్రతినిధులు, పట్టణ స్థానిక సంస్థల ప్రతినిధులుతో సమావేశమైన 16వ ఆర్థిక సంఘం సభ్యులు సౌమ్య కంటి ఘోష్, ఆర్థిక సంఘం జాయింట్ సెక్రటరీ ఎస్.గౌతమ్ అల్లాడ, సీ డీఎండీ


మిగతా 2లో






## సీఎం నేతృత్వంలో అభివృద్ధి పరుగులు

సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ

30 ఏళ్ల చరిత్రను తిరగరాశారు డాక్టర్ దార అంకయ్య

మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం

ఎమ్మెల్యేకు భారీ గజమాలతో మంగళ వాయిద్యాలతో

పూల వర్షం కురిపిస్తూ

ఘనస్వాగతం పలికి డాక్టర్ దార అంకయ్య


8లో




## ఇంటర్మీడియట్ పరీక్షలకు 1,489 మంది విద్యార్థులు హాజరు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లాలో గురువారం మధ్యాహ్నం తర్వాత జరుగుతున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు ద్వితీయ సంవత్సర పబ్లిక్ పరీక్షలు తర్వాత ప్రశాంతంగా జరిగాయని, పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 1,489 మంది విద్యార్థులు హాజరయ్యారని ఆర్ఐఓ జీ.వి.ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి జిల్లా వ్యాప్తంగా 23 జనరల్, 12 ఒకేషనల్ కేంద్రాల్లో మధ్యాహ్నం 02.30 నుంచి సాయంత్రం 05.30 గంటల వరకు ద్వితీయ సంవత్సరం మ్యాథమాటిక్స్ పేపర్, జువాలజీ పేపర్ -హిస్టరీ పేపర్ ఒకేషనల్ పబ్లిక్ పరీక్షలు జరిగింది. ఈ పరీక్షకు జనరల్ 1,476 మంది, ఒకేషనల్లో 79 మంది మొత్తం 1,555 మంది విద్యార్థులు హాజరవ్వాల్సి ఉండగా జనరల్లో 62, ఒకేషనల్లో 4 మంది, మొత్తం 66 మంది పరీక్షకు గైర్హాజరయ్యారని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో తాగు నీటి వసతి, పోలీసు బందోబస్తు, మెడికల్ క్యాంపు, సీసీ కెమెరాల ఏర్పాటుతో పర్యవేక్షణ, విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు వెళ్లేందుకు వీలుగా బస్సుల సౌకర్యం కల్పించామని ఆర్ఐఓ ఆ ప్రకటనలో తెలిపారు.

## స్విమ్స్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి శ్రీవెంకటేశ్వర వైద్యవిజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో గురువారం



దక్కిలి మండలం దక్కిలి పిహెచ్ సిలోని వెలికల్లు, మోపూరు గ్రామాల్లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి నట్టు వైద్యాధికారిణి డాక్టర్ డి.బిందు ప్రియాంక తెలిపా రు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్యఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతోంది. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు.

**పింక్ బస్సుల క్యాంపులు జరిగే ప్రదేశాలు... 19న నాగవోలు, వెంబులియూరు, 22న పలుగోడు...** స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాల్లో స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ చైతన్య భాను, డాక్టర్ పద్మావతి, సర్పంచులు ఎం.వెంకటరమణ, జనార్దన్, పంచాయతీ కార్యదర్శులు నరసింహులు, సుబ్బరాయులు, స్థానిక నాయకులు సుధీర్, సిహెచ్ఓ సుకుమారి, సూపర్వైజర్ ఆదిలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పి యశస్విని, ఏఎన్ఎంలు పి.వైష్ణవి, వెంకటరమణమ్మ, స్థానిక వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



### అలిపిరి పాదాల మండపం వద్ద

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభిమానులు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతి అలిపి పాదాల మీద కుప్పం నియోజకవర్గ లింగాపురం గ్రామస్తులు ఏ.గోపి 101 టెంకాయలను కొట్టి ముక్కు చెల్లించుకుని అలిపిరి మెట్ల మార్గం గుండా తిరుమలకు వెళ్లారు గురువారం స్థానిక అలిపిరి పాదాల మండపం వద్ద కుప్పం నియోజకవర్గంలోని రామకుప్పం మండలం లింగాపురం గ్రామస్తులు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు కుప్పం నియోజకవర్గ నుంచి పోటీ చేసిన నారా చంద్రబాబు నాయుడు మళ్లీ ముఖ్యమంత్రి అవ్వాలని ముక్కులు మొక్కుకుని నేడు అలిపిరి పాదాల మండపం వద్ద 101 కుట్టి ముగ్గులు చెల్లించి గ్రామస్తులు అందరూ కలిసి శ్రీవారి దర్శించుకునేందుకు తిరుమలకు వెళ్లారు. ఈ కార్యక్రమం రామకుప్పం మండల టిడిపి పార్టీ అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి ఏ గోపి టిడిపి బీసీ నాయకులు జగన్నాథం ఆధ్వర్యంలో నిర్వహించారు.



కుప్పం నియోజకవర్గం నుంచి విచ్చేసిన చంద్రబాబు నాయుడు అభిమానులకు బిస్కెట్లు చాక్లెట్లు అందరికి పరిచయం అలాగే యువ జన సౌకర్యా స్థానికులు జగన్నాథం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సుబ్రమణ్యం మోహన్ బాబు శ్రావణ్, జయప్ప రామ చంద్రప్ప లక్ష్మీకాంతం వసంత రేణుక వినోద ఈశ్వరమ్మ, స్వర్ణలత త్యాగ రాజు తదితరులు వెళుతున్నామని తెలిపారు.

## క్రీడల ద్వారా విద్యార్థుల్లో ఆలోచనాత్మక శక్తి పెంపొందుతుంది

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

చిత్తూరు, మేజర్‌న్యూస్: క్రీడల ద్వారా విద్యార్థుల్లో ఆలోచనాత్మక శక్తి పెంపొందుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం యాదమరి మండలం పిఈఎస్ పబ్లిక్ పాఠశాలలో పదవ సబ్ జూనియర్స్ ఇంటర్ డిస్టిక్ చాంపియన్ షిప్ బాస్కెట్ బాల్ పోటీలను జిల్లా కలెక్టర్, పూతలపట్టు శాసన సభ్యులు కె. మురళీ మోహన్, డీఎఫ్ఓ భరణి, రాష్ట్ర బాస్కెట్ బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చెంగల్రాయ నాయుడుతో కలిసి ఘనంగా ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని తెలిపారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో మానసిక వికాసం, ఆలోచనాత్మక శక్తి పెంపొందుతుందని మరింత చురుగ్గా ఉండేందుకు క్రీడలు ఎంతగానో తోడ్పడుతాయన్నారు. పూతలపట్టు శాసనసభ్యులు కె.మురళి మోహన్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా ఆడాలి బాగా ఎదగాలని పిలుపునిచ్చారు. తన బాల్యంలో పాఠశాలలో ఇంత పెద్ద క్రీడా మైదానం ఉండేది కాదని తెలిపారు. క్రీడాకారులు ఒక బృందంగా ఏర్పడి వారి ప్రతిభ ను పెంపొందించు కోవడం కోసం ఇది ఇక వేదికగా మారుతుందని చెప్పారు. డీఎఫ్ఓ భరణి మాట్లాడుతూ క్రీడలు పోటీ తత్వాన్ని పెంచుతాయని మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరమని తెలిపారు.అనంతరం జ్యోతి ప్రజ్వలనతో క్రీడలను ప్రారంబించారు. కాగా ఈనెల 18వ తేదీ వరకు నాలుగు రోజులపాటు జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో బాస్కెట్ బాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ జయప్రకాష్, డిఎస్‌డిఓ బాలాజీ, పీఈఎస్ పబ్లిక్ పాఠశాల డైరెక్టర్ కుమార స్వామి నాయుడు,ప్రిన్సిపాల్ కృష్ణ బాబు, బాస్కెట్ బాల్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ , పట్టణ స్థానిక సంస్థల ప్రతినిధులతో 16వ ఆర్థిక సంఘం సభ్యులు సమావేశం

(మొదటిపేజీ తరువాయి)

డైరెక్టర్ పి.సంపత్ కుమార్, పీఆర్ అండ్ ఆర్‌డీ అడిషనల్ కమిషనర్ ఎం.సుధాకర్ రావు, జిల్లా కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్, తిరుపతి నగర పాలక సంస్థ కమిషనర్ మౌర్య పాల్గొన్నారు.

**గ్రామాల అబివృద్దే లక్ష్యంగా...** గ్రామాలలో అనేక అబివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, వివరిస్తూ స్థానిక సంస్థలకు అవసరమైన తాగునీటి సరఫరా, పారిశుధ్యం, రహదారుల నిర్మాణం, రవాణా, వీధి లైట్లు, మురుగు నీటి పారుదల వ్యవస్థ, మౌలిక సదుపాయాల కల్పనకు, గ్రీన్ అంబాసిడర్ల వేతనాలు తదితర ముఖ్యమైన అంశాలపై కేంద్రం నుండి నిధుల విడుదల కోసం, ఆర్థిక సాయం కొరకు కమిషన్ దృష్టికి గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు తీసుకెళ్ళారు. గ్రామాలు అబివృద్ధి కి మరిన్ని నిధులు కేటాయించడం వలన గ్రామాలు మరింత అబివృద్ధి చెందే అవకాశం ఉంటుందని తెలిపారు. టైడ్, ఆన్‌టైడ్ నిధులు వేరుగా కాకుండా ఒకే మొత్తంలో నిధులు కేటాయించాలని ఆర్థిక సంఘం సభ్యులను కోరారు. 2011 జనాభా లెక్కల ప్రాతిపదిక కాకుండా ప్రస్తుతం జనాభా ప్రాతిపది కన నిధులు కేటాయించాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల స్థానిక సంస్థల ప్రతినిధులు, పట్టణ స్థానికసంస్థల ప్రతినిధుల సూచనలు, అభిప్రాయాలను కమిషన్



పరిశీలిస్తుందని 16వ ఆర్థిక సంఘం సభ్యులు తెలిపారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల గ్రామీణ స్థానిక సంస్థల నుండి సర్పంచ్, జడ్పీటీసీ, ఎంపీటీసీ, ఎంపీపీలు గ్రామీణ, పట్టణ ప్రతినిధులు, మునిసిపల్ మేయర్, చైర్మన్లు పాల్గొన్నారు. జడ్పీ సీఈఓ రవి కుమార్ నాయుడు, డిప్యూటీ సీఈఓ జుబేదా, డీపీఓ సుశీల దేవి, శ్రీసిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి ఆర్థిక సంఘం సెక్షన్ అధికారులు రాజశేఖర్, భూషణ రావు, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకోండి



**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** మైనారిటీ,క్రిస్టియన్ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకోవాలని చిట్టమూరు ఎంపీడీవో మనోహర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. మే 25వ తేదీలోగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకునే వారు 21సంవత్సరాల పైబడి 55 సంవత్స రాల లోపు వయసు కలిగి ఉండాలన్నారు. మైనారిటీ, క్రిస్టి యన్ ధ్రువీకరణ సర్టిఫికెట్ కలిగి, ఆధార్ కార్డు, ంషన్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ సర్టిఫికెట్ కూడా కలిగి ఉండాలన్నారు. అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఎల్‌పీజీ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ సభ్యులకు అవగాహన

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** ప్రపంచ మెట్రాలజీ వార్షికోత్సవాలు పురస్కరించుకుని



గురువారం తిరుపతిలోనే సితార గ్రాండ్, అవిలాల, ఆర్సి రోడ్ నందు ఎల్పిజి గ్యాస్ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ సభ్యులకు అవేర్నెస్ ప్రోగ్రాం తిరుపతి మెట్రాలజీ శాఖ వారు నిర్వహించారు. జి.వి.సుబ్బా రెడ్డి, ఉపనియంత్రకులు వారు మాట్లాడు ఎడతూ ఎల్పిజి గ్యాస్ డిస్ట్రిబ్యూటర్స్ అందరూ కమర్షియల్ సిలిండర్స్‌ను విక్రయించేటప్పుడు సిలిండర్‌పైన ఎంఆర్‌పి ధర, తయారీదారు చిరునామా సిలిండర్ యొక్క బరువు ఖచ్చితంగా ఉండేటట్లు చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీనాథ్ రెడ్డి, స్టేట్ ప్రెసిడెంట్, ఎల్పిజి డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్, నాదముని, జిల్లా ప్రెసిడెంట్, రాజా రెడ్డి, ప్రెసిడెంట్, తిరుపతి కంజ్యూమర్ అసోసియేషన్ ఎల్పిజి డిస్ట్రిబ్యూటర్స్ అస్సోసియేషన్ సభ్య లు, లీగల్ మెట్రాలజీ శాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డుకు అడ్డంగా నిలిచిన ఇసుక ట్రాక్టర్

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** మండలంలో ఇసుక మాఫియా ఆగడాలు రోజురోజుకూ పెరిగి పోతున్నాయి. స్థానిక నియోజకవర్గం నుండి



పొరుగు నియోజకవర్గానికి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం మారి కూటమి ప్రభుత్వం వచ్చా క కూడా రేణిగుంట మండలంలో ఇసుక అక్రమా లు ఆగడం లేదు. తాజాగా ఇసుక అక్రమ గురు వారం రేణిగుంట తిరుపతి మార్గమధ్య సమీపంలో పరిమితికి మించి ఇసుకలోడుతో తరలిస్తు న్న నేపథ్యంలో రోడ్డుపై ట్రక్కు కుప్పకూలిపోయింది. నేలకొరిగిన ఇసుక ట్రక్కును నడిరోడ్డుపై వదిలేసి ఇంజన్‌తో జారుకున్న ట్రాక్టర్ డ్రైవర్. ఈ మార్గాన తరచూ వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తున్న నేపథ్యంలో కనీస ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేయలేదంటూ వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## శివాలయాన్ని దర్శించుకున్న కంచి మఠం స్వామీజీలు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచా యతీ గుండ్లు గురుస్వామి వీధిలో ఉన్న అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం, కామాక్షమ్మ కంచి మఠంకి చెందిన రఘుస్వామి, విజయేంద్ర స్వామి వారు సందర్శించారు. ఈ కార్యక్రమంలో నడింపల్లి యువరాజు, పయణి, శ్రీధర్ వర్మ రోహిత్, శ్యామ్ స్వామి పాల్గొన్నారు.

## వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోండి

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా గ్రామాలలో పరిశు



భ్రత వాతావరణం నెలకొల్పుటకు ప్రభుత్వం ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేయించుకుని, వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాల్సిన వారు వారి రేషన్ కార్డులు ఆధార్‌కార్డు, బ్యాంకు వివరాలు మీ గ్రామంలో ఉన్న పంచా యతీ సెక్రెటరీ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వారికి సమర్పించిన వారు మీ అర్హతను పరిశీలించి మీకు వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు పత్రం అందజేస్తారు. మూడు 3x4 అడుగుల వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకొనుటకు రూ.12వేలు లేక వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించు కొనుటకు రూ.15వేలు చొప్పున వ్యక్తిగత ఖాతాల్లో జమ చేస్తారన్నారు. ప్రజలందరూ ఈ అవ కాశాన్ని సద్దినం చేసుకోవాలని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, గ్రామీణ నీటి సరఫరా, పారి శుద్ధ్య ఉపవిభాగం సంప్రదించాలన్నారు. వివరాలకు9100121842 సంప్రదించాలన్నారు.

## ఆధార్ లేని గిరిజనులు సచివాలయాల్లో నమోదు చేసుకోవాలి

**కోట, మేజర్‌న్యూస్:** మండలంలో ఆధార్‌కార్డు లేని గిరిజనులు తమ సమీప గ్రామ సచివాల యంలో నమోదు చేసుకోవాలని గిరిజన సంక్షేమ శాఖ అధికారులు జాన్, బషీర్ పేర్కొన్నారు. తిరుపతి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కోట మండలంలో ఆధార్ పైలట్ కార్యక్రమం ప్రారం భమైందన్నారు. ప్రతి గిరిజన వ్యక్తి ఆధార్ కలిగి ఉండాలని, ఆధార్ లేకపోవడం వల్ల సంక్షేమ పథకాలు కోల్పోకూడదని కలెక్టర్ స్పష్టం చేశారన్నారు. మండలంలోని ప్రతి గ్రామ సచివాల యంలో ఎంపీడీవో ఆదేశాల మేరకు మహిళా పోలీసులు, పంచాయతీ సెక్రటరీలు ఆధార్ లేని గిరిజనులను గుర్తించారన్నారు. ఇప్పటివరకు దాదాపు 700మంది గిరిజనులు ఆధార్ లేనివారిగా గుర్తించబడ్డారన్నారు. ఎవరైనా గిరిజనులు ఆధార్ లేకుండా ఉంటే వారి వివరాలు సచివాలయంలో మహిళా పోలీసు లేదా పంచాయతీ సెక్రెటరీకి తెలియచేయాలన్నారు. ఆధార్ లేని అందరికీ ప్రూఫ్స్ తయారు చేసి త్వరలో ఆధార్ క్యాంప్ ద్వారా ఆధార్ నమోదు చేయబడుతుందన్నారు.

## నీటి ఎద్దడిని నివారించండి.. ఎంపీపీ

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని నీటి ఎద్దడిని నివారించాలని, ప్రతి కుటుంబానికి త్రాగునీరు, రైతులకు సాగునీరు, జంతువు లకు అన్ని చెరువులలో నీరు అందించే విధం గా చర్యలు తీసుకోవాలని వాకాడు ఎంపీపీ అనసూయమ్మ అధికారులను కోరారు. గురు వారం వాకాడు మండల ప్రజాపరిషత్ కార్యా లయం ఆవరణంలోని స్త్రీశక్తి భవనంలో ఎంపీపీ కొడవలూరు అనసూయమ్మ అధ్యక్ష తన మండల సర్వసభ సమావేశం జరిగింది. ఎంపీడీఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కొడవలూరు దామోదర్ రెడ్డి మాట్లాడుతూ మండలాన్ని అభివృద్ధి పథంలో డాక్టర్ నేదురుమల్లి జనార్దన్ రెడ్డి కృషితోనే అభివృద్ధి జరిగిందన్నారు. నేడు వస్తున్న దుగ్గరాజపట్నంలో నౌకాశ్రయం తీసుకురావ డం వల్లన ఎంతోమందికి ప్రత్యక్షంగాను, పరోక్షంగాను ఉద్యోగాలు వస్తాయని దీంతో ఎంతోమంది నిరుద్యోగులు అభివృద్ధి చెందు తారన్నారు. గతంలో నేదురుమల్లి జనార్దన్ రెడ్డి కృషితోనే ఎన్ఐటి వచ్చిందన్నారు, కొన్ని కారణాల వలన దుగ్గరాజుపట్నం రాలే దన్నారు. ముఖ్యంగా మండలంలోని అధికార యంత్రాంగం మండలంలోని నీటి ఎద్దడిని



నివారించాలని సూచించారు, చిన్న, సన్న కారు రైతులకు కండలేరు డ్యామ్ నుండి నీరును వదిలే విధంగా చర్యలు తీసుకోవాల ని సంబంధించిన శాఖ అధికారులను, ప్రభుత్వ ప్రజాప్రతినిధులను కోరారు, బాలి రెడ్డి పాలెం గ్రామంలోని గతంలో సుమారు మూడు కోట్లరూపాయలతో ఆసుపత్రి భవ నంకు టెండర్లు జరిగాయని ఇప్పటివరకు సంబంధించిన అధికారులు పనులు చేపట్టక పోవడంతో నిరుపయోగంగా ఉన్న పాతబడి న శిధిలా వ్యవస్థలో ఉన్న ఆసుపత్రిలోనే వైద్యాధికారులు పనిచేస్తున్నారన్నారు, ఇప్పట `కైనా సంబంధించిన ప్రజాప్రతినిధులు అధి కారులు చొరవతీసుకొని కొత్త ఆసుపత్రి పను లకు శ్రీకారం చుట్టాలని సర్వసభ సమా వేశంలో దామోదర్ రెడ్డి తెలిపారు. మండ లంలోని వివిధ శాఖ అధికారులు సంబంధిం చిన శాఖలపై క్లుప్తంగా సర్వసభ సమావే శంలో వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ దినోత్స వం సందర్భంగా ఎంపీపీ అనసూయమ్మ, ఉపాధ్య క్షుడు వెంకట రమణయ్య, ఉపా ధ్యక్షురాలు నిర్మల ఎంపిటీసీలు కృష్ణారెడ్డి, హేమలతలకు మండల పరిషత్ అధికారి, ప్రజా ప్రతినిధులు శాలువా కప్పి ఘనంగా సత్కరిం చారు. అంత కుముందు ఇటీవల జరిగిన ఇండియా పాకి స్తాన్ యుద్ధంలో భారత దేశ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో శ్రీనివాసులు, తహ సిల్దార్ రామయ్య, ఉపాధ్యక్షుడు వెంకట రమణయ్య, ఉపాధ్యక్షురాలు నిర్మల, ఎంపిటీసీలు కృష్ణారెడ్డి, హేమలత, సర్పం చులు సర్పంచుల సంఘం అధ్యక్షుడు కల్లూరు సర్పంచ్ దువ్వూరు విజయభాస్కర్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, కిషోర్, నాగరాజు, శంకరమ్మ, రమణమ్మ, మండలస్థాయి అధి కారులు వైద్యాధికారి దీప, రాజేశ్వరి, ఏఓ దీప, ఏపీఓ విజయ, పిఆర్ ఏఈ కిరణ్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుమాంజలి, ట్రాన్సకో ఏఈ విజయ లక్ష్మి, వివిధ శాఖల అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నేడు ప్రత్యేక గ్రీవెన్స్

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో ప్రత్యేక గ్రీవెన్స్ డే కార్యక్రమానికి



ముఖ్యఅతిథిగా గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ వస్తున్నారని ఎంపీడీవో శ్రీనివాసులు అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని ప్రధానమైన సమస్యలుతో పాటు, పెన్షన్, భూ సమస్యలు, హౌసింగ్, రేషన్ కార్డులు, ఎలాంటి సమస్యలున్న ఎమ్మెల్యే సునీల్ కుమార్ దృష్టికి తీసుకురావాలని మండల ప్రజలను ఎంపీడీవో శ్రీనివాసులు కోరారు. ఎమ్మెల్యే సునీల్ కుమార్ తో పాటు ఉన్నత స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, ప్రజా విజ్ఞప్తుల కార్యక్రమాలు పాల్గొంటారు అన్నారు. ప్రతి ఒక్కరూ తమ సమస్యల మీద పరిష్కారం జరిగే విధంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ చర్యలు తీసుకుంటారని, ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాసులు కోరారు.

## గ్రామస్థాయి కమిటీలతో పార్టీని బలోపేతం చేద్దాం

### తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు సి రాజేంద్రన్

**పాలసముద్రం, మేజర్‌న్యూస్:** గ్రామ పంచాయితీ స్థాయి కమిటీలతో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేద్దామని తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు సి.రాజేంద్రన్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని స్థానిక పంచాయతీలో యూనిట్ ఇన్చార్జులు, నాయకులతో కలిసి గ్రామస్థాయి కమిటీలను గ్రామ పంచాయితీ కార్యకర్తలు నాయకులతో కలిసి త్వరలో ఏర్పాటు చేద్దామని తెలిపారు. తెలుగుదేశం జాతీయ పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నిబంధనల ప్రకారం ప్రతి పంచా యతీలో కార్యకర్తలు నాయకులు కలిసి వారి ఆదేశాల మేరకు కమిటీలను ఏర్పాటు చేసుకుందామని దీనికి ప్రతి ఒక్క తెలుగుదేశం కార్యకర్తలు సహకరించాలని కోరారు. ఈ వారంలో ప్రతి పంచాయతీ గ్రామంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జిలో వాసనాయుడు, విజయ్ కుమార్ నాయుడు, సాంబశివ, రవి నాయుడు, ప్రభాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ విద్యాలయం వీసీని కలిసిన ఎస్వి వైద్యకళాశాల ప్రిన్సిపాల్

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతికి విచ్చేసిన డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి.చంద్రశేఖర్‌ను గురువారం తిరుపతి అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా ఎస్వి వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రవిప్రభు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా వైస్ చాన్సులర్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ పి చంద్రశేఖర్‌ను, ఎస్వీ వైద్య కళాశాల రుయా ఆసుపత్రి, సందర్శనకు రావలసిందిగా ఆహ్వానించారు. 2025,జూన్, జూలైలో తప్పకుండా మీ ఆహ్వానాన్ని మన్నించి వస్తానని హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైద్య కళాశాలను, ప్రభుత్వ ఆసుపత్రులను, ప్రగతి



పదంలో ఉంచాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని వైస్ ఛాన్సర్ డాక్టర్ పి.చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్య క్రమంలో రుయా ఆసుపత్రి సూపరిం టెండెంట్ డాక్టర్ జె.రాధ, ప్రసూతి వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ పార్థసారధి రెడ్డి, ఎస్వి వైద్యకళాశా ల పిఆర్ఓ వీరకిరణ్ పాల్గొన్నారు.





# తిరుమలలో భద్రతపై ఉన్నతస్థాయి సమీక్ష

**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో గురువారం తిరుమల భద్రతపై ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పోలీసు శాఖ, టీటీడీ, ఇతర భద్రతా విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. అనంతపురం రేంజ్ డీఐజీ డా.షెమూషి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డీఐజీ మాట్లాడుతూ, ఇటీవల పహల్గాం ఉగ్ర దాడి ఘటన నేపథ్యంలో తిరుమల ఆలయంలో భద్రతను మరింత బలోపేతం చేయడమే భద్రతా ఆడిట్ ఉద్దేశ్యం అని పేర్కొన్నారు. అన్ని భద్రతా దళాలు, టీటీడీ విభాగాల సమన్వయంతో పనిచేస్తూ, భక్తుల మనోభావాలను కాపాడటమే ప్రధాన లక్ష్యంగా ఉండాలన్నారు.అంతకు ముందు టీటీడీ ఇన్‌ఛార్జి సీవీఎస్వో, తిరుపతి అర్బన్ ఎస్పీ హర్షవర్ధన్ రాజు 2023 మే నెలలో నిర్వహించిన భద్రతా ఆడిట్ సమీక్షలో చేసిన ప్రతిపాదనలు, అలాగే ఇటీవల ఏర్పడిన పరిస్థితుల ఆధారంగా చేపట్టాల్సిన మార్పులు అనే విషయాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సుదీర్ఘంగా వివరించారు.అలాగే, ఏపీఎస్పీ, డీఏఆర్, ఎస్పీఎఫ్, హెూం గార్డులు, సివిల్ పోలీసు, టీటీడీ భద్రతా సిబ్బంది వంటి అన్ని భద్రతా దళాలను సమన్వయ పరచి ప్రతి ఒక్క దళానికి స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ రూపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది సహా అన్ని యాక్సెస్ కంట్రోల్ బృందాలకు తగిన శిక్షణ ఇవ్వాల్సిన అవసరముందని అన్నారు.తలకోన, మామండూరు, తుంబురు తీర్థం, మంగళం మార్గాలు సహా శేషాచల అటవీ ప్రాంతానికి చెందిన 14 ప్రవేశ ద్వారాలలో భద్రతను మరింత పటిష్టం చేయాలని సూచించారు. అలాగే, భద్రతా సిబ్బందికి రసాయన, జీవ, కిరణ, అణు ముప్పులపై శిక్షణ(CBRN, యాంటీ సాబటేజ్ చర్యలు, మాక్ డ్రిల్లులు, ఎవాక్యుయేషన్ డ్రిల్లులు వంటి అంశాలపై శిక్షణలు ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు.ఈ సమావేశంలో గ్రేహౌండ్స్ (కమాండర్) ఎస్పీ డా. గరుడ్ సుమిత్ సునీల్, ఐఎస్‌డబ్ల్యూ ఎస్పీ అరిఫ్ హాఫీజ్, తిరుపతి డీఎఫ్ఓ వివేక్ ఆనంద్, వివిధ భద్రతా దళ అధికారులు, టీటీడీ విజిలెన్స్, ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పట్టణ స్థానిక సంస్థలకు అదనపు నిధులు ఇవ్వండి

**- 16వ ఆర్థిక సంఘం సమావేశంలో మేయర్ ఎస్ అముద**

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** ఆర్థిక ఇబ్బందులతో ఉన్న పట్టణ స్థానిక సంస్థలకు అదనపు నిధులు కేటాయించాలని చిత్తూరు నగర మేయర్ ఎస్ అముద 16వ ఆర్థిక సంఘాన్ని కోరారు. గురువారం తిరుపతిలో 16వ ఆర్థిక సంఘం సభ్యులు డా. సౌమ్యకాంతి ఘోష్ అధ్యక్షతన డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డా.ఎస్ సంపత్ కుమార్, తిరుపతి కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ తదితరులు.. పట్టణ, గ్రామీణ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో మేయర్ ఎస్ అముద పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణ, గ్రామీణ స్థానిక సంస్థల్లో నిధుల నిర్వహణ, అభివృద్ధి పనులు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ప్రస్తుతం ఆర్థిక సంఘం ద్వారా అందజేస్తున్న నిధులు, చేపడుతున్న పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా చిత్తూరు నగర మేయర్ 16వ ఆర్థిక సంఘం సభ్యులకు స్థానిక సంస్థలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై వినతిపత్రం అందించారు. అర్బన్ లోకల్ బాడీలకు అమృత్ స్కీం రుణాలు, విద్యుత్ చార్జీలు పెనుభారంగా మారాయని, వీటిని తీర్చడానికి అదనపు నిధులు ఇవ్వాలని కోరారు. ఆర్థిక సంఘం విడుదల చేసే నిధులు నిర్దేశించిన పనులకే వినియోగించేలా చూడాలన్నారు. నీటి సరఫరా, వీధిలైట్లు, సాలిడ్ వేస్ట్ మేనేజ్ వంటి పనుల నిర్వహణ వ్యయం పెరిగిందని.. ఇందుకు తగినట్లు నిధుల కేటాయింపు పెంచాలన్నారు. విద్యుత్ ఛార్జీల భారాన్ని తగ్గించేలా సోలార్ ప్లాంట్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. వేసవిలో కరువు పరిస్థితుల నేపథ్యంలో నీటి సరఫరాకు అదనపు నిధులు కేటాయించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ పథకాలతో చేపట్టే పనులకు 80-90 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వమే విడుదల చేయాలన్నారు.




## నేడు జిల్లాకు మంత్రి నిమ్మల రామానాయుడు రాక

**- చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు శుక్రవారం జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చిత్తూరు జిల్లా పర్యటనలో భాగంగా మంత్రి రోడ్డు మార్గంలో అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి నుండి బయల్దేరి సా.4.30కు చిత్తూరు జిల్లా పలమనేరు నియోజక వర్గం లోని హంద్రీ-నీవా కుప్పం బ్రాంచ్ కెనాల్‌లో 49.50 కి.మీ వద్ద కాలువ నిర్మాణ పనులను పరిశీలించి అనంతరం సా.5 గం.లకు కుప్పం నియోజక వర్గంలో పాలార్ నది పై నిర్మిస్తున్న డబుల్ లెవెల్ రోడ్ బ్రిడ్జ్ పనులను పరిశీలిస్తారన్నారు. తదుపరి సా.5.30 గం.లకు రోడ్డు మార్గంలో తమిళనాడులోని జోలార్ పేట రైల్వే జంక్షన్ చేరుకుని విజయవాడ బయల్దేరి వెళతారని కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు.

# శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో గణపతి పూజ, పూర్ణాహుతి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో గురుపేచ్చి సందర్భంగా శ్రీ మేధా గురుదక్షిణామూర్తి స్వామి సన్నిధానం వద్ద గణపతి పూజ కలిసి పూజ పూర్ణాహుతి పలు వైదిక కార్యక్రమాలను శాస్త్రృత్తంగా నిర్వహించి దీప దూప నైవేద్యాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ప్రధాన అర్చకులు కరుణాకరన్ గురుకుల్ టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్ దేవస్థానం పురోహితులు అర్చకులు సిబ్బంది. భక్తులు పాల్గొన్నారు.

**వైభవంగా గురుదక్షిణమూర్తి అభిషేకం:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో గురువారం సందర్భంగా శ్రీ మేధా గురుదక్షిణామూర్తి స్వామికి వారికి పలు రకాలు సుగంధ పరిమళ ద్రవ్యాలతో కనులు పండుగ దేవస్థానం ప్రధాన అర్చకులు, వేదపండితుల ఆధ్వర్యంలో శ్రీ మేధా గురుదక్షిణమూర్తి స్వామి వారికి ప్రత్యేకంగా అభిషేకించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.





## టీటీడీకి రూ.1.40కోట్ల విరాళం

**తిరుమల, మేజర్‌న్యూస్:** టీటీడీలోని వివిధ ట్రస్టులకు గురువారం రూ.1.40కోట్లు విరాళంగా అందింది. అమెరికాలోని బోస్టన్ కు చెందిన ఎన్ఆర్ఐ దాత భాగవతుల ఆనంద్ మోహన్ ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్ కు రూ.1,00,01,116, ఎస్వీ గోసంరక్షణ ట్రస్ట్ కు రూ.10,01,116, ఎస్వీ విద్యాదాన ట్రస్ట్ కు రూ.10,01,116, ఎస్వీ వేదపరిరక్షణ ట్రస్ట్ కు రూ.10,01,116, ఎస్వీ సర్వశ్రేయాస్ ట్రస్ట్‌కు రూ.10,01,116 లు విరాళం అందజేశారు.ఈ మేరకు తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బీ.ఆర్. నాయుడుకు విరాళం డీడీలను అందజేశారు. ఈ సందర్భంగా దాతను చైర్మన్ అభినందించారు.



# శ్రీవారి సేవలో పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్, టీటీడీ బోర్డు సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి

**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమలకు నిత్యంవచ్చే భక్తులు భక్తి శ్రద్దలతో శ్రీనివాస గోవిందా శ్రీ వెంకటేశ గోవిందా అంటూ పిలుస్తారు. ఆ పిలుపుకు స్వామి వారు పులకించి భక్తులకు అనుగ్రహం ఇస్తారు. అలాంటి భక్తి గీతాన్ని ఓ సినిమాలో వ్యంగ్యంగా ర్యాప్ సాంగ్‌గా చిత్రీకరించారు. ఈ విడుదల అయ్యి రెండు నెలలు అయింది. దాదాపు ఇప్పటికే ఈ పాటను 90 లక్షల మంది వీక్షించారు. ఇదే అంశంపై తిరుమలలో పాలకమండలి సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి మండిపడ్డారు. సీరియస్‌గా తీసుకున్న టీటీడీ పాలకమండలి సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి చిత్ర కథానాయకుడు సంతానం, నిర్మాణ సంస్థ, తమిళనాడు సెన్సార్ బోర్డు కు నోటీసులు జారీ చేశారు. శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా డిడి నెక్స్ట్ లెవల్ సినిమాలో పాట గోవిందా గోవిందా పాటని అసభ్యకరంగా చిత్రీకరించడంతో అందులో నటించిన హీరో సంతానంకి, నిహారిక ఎంటర్టైన్మెంట్ యాజమాన్యానికి, లీగల్ నోటీసులు జారీ చేశారు. 100కోట్ల పరువు నష్ట దావా వేస్తున్నట్లు టీటీడీ బోర్డు సభ్యుడు భాను ప్రకాశ్ రెడ్డి తెలిపారు. ఈనెల 16 న ఈ చిత్రం విడుదల కానుంది. శ్రీవారిని కించపరిచేలా ఎవరు ప్రవర్తించినా ఊరుకునేది లేదని భానుప్రకాష్ రెడ్డి స్పష్టం చేసారు. ఇదే విషయం పై పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ మీడియాతో మాట్లాడుతూ గోవింద నామాలు చిత్రీకరించిన చిత్రం యూనిట్ పై ధ్వజమెత్తారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున స్వామి వారి దర్శనానికి భక్తులు వస్తారు అలాంటి ప్రాంతం నుంచే ఇలా గోవింద నామాలను అవహేళన చేసే విధంగా పాటను చిత్రీకరించడంపై తీవ్రంగా మండిపడుతున్నారు. అలాగే తమిళనాడు ప్రభుత్వం కూడా జోక్యం చేసుకొని వెంటనే ఆ పాటను చిత్రంలో నుంచి తొలగించాలని అటు తర్వాతే చిత్రాన్ని రిలీజ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



# ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్ లూమ్ టెక్నాలజీ డిప్లొమా కోర్సులో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**- దరఖాస్తుకు ముగింపు తేది 01 జూన్ 2025**
**- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** వెంకటగిరిలో గల ఎస్ పి కె ఎం ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్ లూమ్ టెక్నాలజీ నందు 53 సీట్లకు,తమిళనాడు సేలం నందు 12 సీట్లకు, కర్ణాటకలోని గడగ్ నందు 4 సీట్లకు 3 సంవత్సరముల హ్యాండ్ లూమ్ అండ్ టెక్స్ టైల్ టెక్నాలజీ డిప్లొమా కోర్సులో ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానించబడుచున్నవని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థులు 10 వ తరగతి లేదా తత్సమానమైన పరీక్షలలో ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. బి సి మరియు జనరల్ కేటగిరీ వారికి జూలై 1 వ తేది నాటికి 15 నుండి 23 సం.లు మధ్య వయసు, ఎస్ సి, ఎస్ టి వాటికి 25 సంవత్సరములు వరకు వయసు ఉన్న వారు అర్హులుగా పేర్కొన్నారు.మూడు సంవత్సరాల కోర్సు నందు ఇంటర్మీడియట్ ఎంపిసి, ఇంటర్మీడియట్ ఒకేషనల్ (టెక్స్ టైల్స్), ఐటిఐ (2 సంవత్సరాలు) కోర్సు లలో ఉత్తీర్ణులు అయిన అభ్యర్థులు నేరుగా 2 వ సంవత్సరం నందు ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. దరఖాస్తు ఇతర వివరముల కొరకు వెబ్ సైటును చూడవచ్చున న్నారు.అప్పరెల్ మరియు గార్మెంట్స్ మేకింగ్ టెక్నాలజీలో ఉచిత శిక్షణ ఇవ్వబడు తుందని, అభ్యర్థులు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ ప్రకటనలో సూచించారు.



# పర్యాటక ప్రదేశాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించండి : కలెక్టర్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లాలో గల పర్యాటక ప్రదేశాలలో పర్యాటకులకు అవసరమైన వసతుల ఏర్పాటు పై పర్యాటక శాఖ అధికారులు దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం జిల్లాసచివాలయం లోని సమావేశపు మందిరం నందు జిల్లా పర్యాటక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ చైర్మన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధిలో భాగంగా ఈ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే వారితో చర్చించి పర్యాటక ప్రాజెక్టుల ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఇందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు.ప్రస్తుతం ఉన్న పర్యాటక ప్రదేశాలలో పర్యాటకులకు అవసరమైన సదుపాయాలలో భాగంగా వసతి,షాపింగ్ కాంప్లెక్స్, టాయిలెట్స్, ఇతరత్రా సౌకర్యాల ఏర్పాటు పై దృష్టి పెట్టాలన్నారు.ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను ఒక మాసం లోపు సిద్ధం చేయాలని పర్యాటకశాఖ అధికారులను ఆదేశించారు.మొగిలి దేవస్థానం ఆలయం అభివృద్ధికి చర్యలు చేపట్టడంలో భాగంగా ఇందుకు అవసరమైన డిపిఆర్ లను సిద్ధం చేయాల న్నారు. కుప్పంలో ననియాల ఎకో టూరిజం,కంగుంది, పాలారు రివర్ ప్రాంతాలలో అభివృ ద్ధికి చర్యలు చేపట్టాలన్నారు.. కాణిపాకం, బోయకొండ దేవస్థానాలలో పర్యాటక రంగం అభివృద్ధికి గాను ప్రసాదం స్కీం కింద అవసరమైన ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపడం జరిగిందన్నారు. జిల్లాలో రానున్న కాలంలో పర్యాటక రంగ అభివృద్ధికి అవసరమైన భూమి కేటాయింపులకు సంబంధించి పర్యాటక శాఖ రెవెన్యూ శాఖ సమన్వయంతో ముందుకెళ్లాల న్నారు. అటవీ శాఖ కు అనుసంధానం గా ఉన్న ప్రాంతాలలో ఎకో టూరిజం అభివృద్ధికి అటవీ శాఖ అధికారులతో సమ న్వయం చేసుకోవాలన్నారు.ఈ సమావేశంలో డిఎఫ్ఓ భరణి, పర్యాటక శాఖ రీజినల్ డైరెక్టర్ రమణ ప్రసాద్, పిఆర్ ఎస్ఈ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా పర్యాటక శాఖ అధికారి గౌరీ, జిల్లా దేవాదాయశాఖ అధికారి చిట్టెమ్మ, చిత్తూరు ఆర్ డి ఓ శ్రీనివాసులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తిరుపతి ఆర్ఎంఎస్ సేవల నిలిపివేతపై ఉద్యోగుల ఆందోళన

**- తపాలా సేవల మెరుగుపరచే దిశగా నిర్ణయమన్న కేంద్రం**
**- ఎంపీ గురుమూర్తి కేంద్రానికి లేఖ**

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌లో టిపి-25 ఆర్ఎంఎస్ విభాగాన్ని నిలిపివేసిన కేంద్ర తపాలా శాఖ నిర్ణయంపై తిరుపతి ఆర్ఎంఎస్ డివిజన్‌కు చెందిన పోస్టల్ ఉద్యోగులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మార్పు తిరుపతి ప్రాంతంలో తపాలా సేవలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని వారు అభిప్రాయపడ్డారు. మౌలిక సదుపాయాలు, వ్యూహాత్మక ప్రాధాన్యత ఉన్న తిరుపతి ఆర్ఎంఎస్ డివిజన్‌కు ఈ నిర్ణయం అన్యాయమని పేర్కొన్నారు.



ఈ మేరకు ఉద్యోగులు తిరుపతి పార్లమెంట్ సభ్యుడు మద్దిల గురుమూర్తికి వినతి పత్రం సమర్పించారు. దీనిపై వెంటనే స్పందించిన ఎంపీ గురుమూర్తి కేంద్ర తపాలా, కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ కార్యదర్శికి లేఖ రాశారు. ఈ లేఖపై తపాలా శాఖ కార్యదర్శి స్పందిస్తూ, టిపి -25 ఆర్ఎంఎస్ విభాగం తపాలా మార్పిడికి పరిమిత స్థాయిలోనే ఉపయోగపడుతోందని, తిరుపతి, సికింద్రాబాద్ స్టేషన్ల మధ్య మాత్రమే తపాలా మార్పిడి జరుగుతుందని, మధ్యలో ఉన్న స్టేషన్లలో తపాలా మార్పిడి తక్కువ పరిమాణంలో జరుగుతోందని తెలిపారు. తిరుపతి-హైదరాబాద్, తిరుపతి-బెంగళూరు మధ్య ఉన్న వైమానిక మార్గాలు, రోడ్ ట్రాన్స్‌పోర్ట్ నెట్‌వర్క్ ద్వారా సమయానికి తపాలా పంపిణీ జరుగుతోందని స్పష్టం చేశారు. తపాలా పంపిణీ వ్యవస్థ మరింత సమర్థవంతంగా, భద్రతగా ఉండేందుకు తిరుపతి - కడప - కర్నూలు- అనంతపురం, తిరుపతి - కర్నూలు- నంద్యాల - విజయవాడ - గుంటూరు మధ్య రెండు కొత్త ఆంతర్గత రోడ్ ట్రాన్స్‌పోర్ట్ నెట్‌వర్క్ మార్గాలు ప్రారంభించనున్నట్లు తెలిపారు. రోడ్ ట్రాన్స్‌పోర్ట్ నెట్‌వర్క్ వాహనాలు లాక్ చేసి, సీల్ చేసిన విధానంతో పాటు జిపిఎస్ ట్రాకింగ్ సౌకర్యంతో కూడి ఉండి, తపాలా భద్రత, సమయపాలన మెరుగుపడుతుందని పేర్కొన్నారు. తపాలా సేవల నాణ్యతపై ప్రభావం లేకుండా, ఈ కొత్త వ్యవస్థ వల్ల ప్రజలకు వేగవంతమైన, విశ్వసనీయమైన సేవలు అందుతాయని కేంద్ర తపాలా శాఖ స్పష్టం చేసింది.

# నేడు ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహణ

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** నేడు చిత్తూరు నగరం లోని స్థానిక లక్ష్మీ నగర్ కాలనీ నందు గల ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే గుర జాల జగన్ మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10. 30 గంటల నుంచి మధ్యాహ్నం వరకు నియోజకవర్గ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు చెప్పారు. ప్రజలు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జిరాక్స్ పత్రాన్ని జత చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిధి లోని సంబంధిత శాఖల అధికారులు హాజరుకావాలన్నారు.



# 500 గ్రాముల గంజాయి, మోటార్ సైకిల్ స్వాధీనం

**నగరి, మేజర్‌న్యూస్:** రాబడిన సమాచారం మేరకు నగరి ఇన్స్పెక్టర్ ఎన్.విక్రమ్, శేఖర్, గజేంద్ర, సత్యతో పాటు, డిప్యూటీ తహశీల్దారు మేఘవర్ణం, రెవెన్యూ సిబ్బంది, మండలం వెంగన్న కండ్రిగ వద్ద ముగ్గురు వ్యక్తులు మోటార్ సైకిల్‌లో నగరి టౌన్ నుండి నుండి పొదటూరు పేట వైపు గా వస్తూండగా, వారిని ఆపి తనిఖీ చేయగా వారి వద్ద సుమారు 500 గ్రాములు గంజాయి గుర్తించి, వారిని విచారించగా వారిలో పొదటూరుపేట విలాసపురం కాలనీకి చెందిన నరసింహన్ కొడుకు ఎన్. ధనుష్ , మిగిలిన ఇద్దరు జువెనైల్ గాను గుర్తించి, వారిని విచారించగా కరకంటాపురం గ్రామానికి చెందిన పాత నేరస్థుడు మణికంఠ అనే వ్యక్తి దగ్గర తక్కువ డబ్బులకు కొనుక్కొని పొదటూరు పేటకి తీసుకొని వెళ్ళి ఎక్కువ డబ్బులకు అమ్మడానికి వెళ్తున్నట్లు గుర్తిం చడమైనది. వారిని అదుపులోనికి తీసుకొని, వారి వద్ద నుండి సుమారు 500 గ్రాముల గంజాయి, మోటార్ సైకిల్‌ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగింది. మణికంఠ కోసం గాలించడం జరుగుతు న్నది. తల్లి తండ్రికి పోలీస్ వారి విన్నపం, చిన్న చిన్న వయస్సులో చదువుకుంటున్న పిల్లలు గంజాయికి అలవాటు పడి, నేరాలలో పాల్గొని విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. కావున తల్లితండ్రులు వారి పిల్లల కదలికల పైన ప్రత్యేక శ్రద్ధ వహించి, గంజాయి బారిన పడకుండా చూసుకోవలసిందిగా కోరడమైనది. అదే విధంగా ప్రజలు గంజాయి గురించి సమాచారం పోలీస్ వారికి అందించి, గంజాయి నిర్మూలనలో పోలీస్ వారికి సహకరించ వలసిందిగా కోరడమైనది, మీ వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుంది.





# ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ సందర్శన

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తూకివాకంలో తిరుపతి తిరుపతి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ నిర్వహణ బాగుందని 16వ ఆర్థిక కమిషన్ సభ్యులు సౌమ్య కంటి ఘోష్ అన్నారు. గురువారం ఉదయం తూకివాకం నందలి తిరుపతి నగరపాలక సంస్థ నిర్వహిస్తున్న ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ (చెత్త నుండి సంపద కేంద్రం) ను జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్, నగర పాలక సంస్థ కమిషనర్ మౌర్య తో కలిసి పరిశీలించిన 16వ ఆర్థిక కమిషన్ బృంద సభ్యులు సౌమ్య కంటి ఘోష్, సెక్రటరీ గౌతమ్ అల్లాడ. ఈ ప్లాంట్ నందు ఘన వ్యర్థాల నిర్వహణ, తడి చెత్త నిర్వహణ కంపోస్టు, బయో మెథనైజేశన్ ప్లాంట్, భవన నిర్మాణ వ్యర్థాల నిర్వహణ తదితర యూనిట్ల నిర్వహణ గురించి తిరుపతి కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్, తిరుపతి మున్సిపల్ కమిషనర్ మౌర్య పలు అంశాలు వివరించారు. ఈ ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా నగరంలో ఏర్పడిన అన్ని రకాల చెత్తను, మురుగునీటిని నిర్వహణ చేసి సంపద సృష్టించే విధానం గురించి వివరించారు. తిరుపతి నగరంలో సేకరించిన తడి, పొడి చెత్త ద్వారా ఏర్పడిన పొడి చెత్త నిర్వహణ చేస్తారని, ఇందులో వచ్చిన ప్లాస్టిక్ వ్యర్థాలు తదితరాలను ప్రాసెసింగ్ చేసి సిమెంట్ ఫ్యాక్టరీలకు విక్రయిస్తారని, తడి చెత్త ను నిర్వహణ చేసి కంపోస్టు ఎరువుగా మార్చి రైతులకు, ఉద్యానవనాలకు విక్రయిస్తారని, ఇక మార్కెట్ నుండి వెలువడే వ్యర్థాలు, హోటల్స్ నుండి సేకరించిన వ్యర్థాలను నిర్వహణ చేసి వంట గ్యాస్ ను ఉత్పత్తి చేసి విక్రయించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, లైజన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మోహన్ బాబు విశ్వవిద్యాలయం -పెన్ స్టేట్ యూనివర్సిటీ మధ్య పరస్పర అవగాహన ఒప్పందం

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** మండలంలోని ఎ.రంగంపేట సమీపంలోని మోహన్ బాబు విశ్వవిద్యాలయం, అమెరికాలోని పెన్ స్టేట్ యూనివర్సిటీ మధ్య పరస్పర అవగాహన ఒప్పంద కార్యక్రమం నిర్వహించారు. మోహన్ బాబు విశ్వవిద్యాలయంలోని దాసరి ఆడిటోరియంలో ఈ ఒప్పంద పత్రాలపై ఇరు విశ్వవిద్యాలయాల అధికారులు సంతకాలు చేశారు. భారత దేశంలో ఇలాంటి అమెరికా విశ్వవిద్యాలయంతో అవగాహన ఒప్పందం చేసుకోవటం చారిత్రాత్మకంఅని ప్రోఛాన్సలర్ మంచు విష్ణు అన్నారు.ఈ పరస్పరవ ఒప్పందం సాంకేతికత మార్పిడికి దోహద పడగలదన్న పెన్ స్టేట్ విశ్వవిద్యాలయం ఛాన్సలర్ డాక్టర్ డేవిడ్ ఎం కల్లజో ఫెరేజ్ తెలిపారు.ఈ పరస్పర ఒప్పందం వల్ల విద్యార్థులకు పలు ఉత్తమ అవకాశాలు కల్పించడంలో రెండు విశ్వవిద్యాలయం అధికారులు తెలిపారు.ఈ ఒప్పందం నూతన ఆవిష్కరణలకు పరిశోధనలకు నాందిపలక గలవని భావన అన్నారు. పలువురికి ఈ ఒప్పందం ద్వారా ఉత్తమ ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపినవిశ్వవిద్యాలయాల అధికారులు.ఈ పరస్పర ఒప్పందం వలన కలిగే పలు ప్రయోజనాలను వివరించిన యంబియు ఛాన్సలర్ డాక్టర్ మోహన్ బాబు ,పెన్ స్టేట్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ వాహిద్ మోటేవల్లి తదితరులు తెలిపారు.



# ప్రభుత్వ భూములకు రక్షణేదీ..?

(మొదటిపేజీ తరువాయి)



వచ్చినందువలనే గతంలో పుంగనూరులో రెండు సార్లు భారీ వర్షాలు కారణంగా వరద నీరు పొంగి ఇళ్ళలోకి చేరి ప్రజలు తీవ్ర అవస్థలకు గురయ్యారు గత ప్రభుత్వం హయాంలో వైసిపి నేతల ఆక్రమాలను తొలగించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించడంతో ఆ నిర్మాణాలు అలాగే కొనసాగాయి ఫలితంగా నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం లోని రాజకీయ నేతలు కూడా కొన్ని ప్రాంతాల్లో గ్రామ కంఠం సప్లై ఛానల్ కాల్వ పోరంబోకులు ఆక్రమించి అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా చేపడుతున్నట్టు పుంగనూరు ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఉదాహరణకు పుంగనూరు టౌన్ ఆర్టీసీ డిపో పక్కన సర్వేనెంబర్ 132 /1, 132/2 లో ప్రభుత్వ భూమి 0.36 సెంట్లు ఉండగా 0.10 సెంట్లు ఆక్రమణ కు గురైందని రెవెన్యూ అధికారులే పై అధికారులకు రిపోర్ట్ ఇచ్చారురాయల చెరువు మరో కాలువ సర్వేనెంబర్ 134ను ఖాతా నెంబర్ 479గా ఆక్రమించి విక్రయాలు అక్రమంగా చేసినట్లు అధికారుల గుర్తించారుగుడిసె బండ గ్రామపంచాయతీ సర్వేనెంబర్ 265/1 గుట్ట 1.55 సెంట్లు సర్వేనెంబర్ 265- 2, 0.49 సెంట్లు బంజర భూమి సర్వే నంబర్ 266/2 లో ఏ 16.34 సెంట్లుఉదాహరణలుగా పేర్కొనవచ్చును. అలాగే ధోబి కాలనీ వద్ద వంక అదృశ్యమైంది రాయల చెరువు వంక నిండా ఆక్రమణలు కొనసాగుతున్నాయి చౌడేపల్లి రోడ్ లోని వంక ఆక్రమణ, ఇలా పుంగనూరు పరిసర ప్రాంతాల్లోని ప్రతి చెరువు ఆక్రమణకు గురి కావడం వలన రానున్న వర్షాకాలంలో వర్షపు నీరు ఇళ్లలోకి చేరి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది రెవెన్యూ పంచాయతీ మున్సిపల్ అధికారులు సమన్వయంతో ఈ ఆక్రమణలను తొలగించి అక్రమార్కుల పట్ల కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పుంగనూరు ప్రజలు స్పష్టం చేస్తున్నారు.



## ఎమ్మెల్యేకి జన్మదిన శుభాకాంక్షలు



**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతి శాసన సభ్యులు అరణి శ్రీనివాసులు జన్మదినం సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ సభ్యులు ఎం.సునీల్ చక్రవర్తి వారి నివాసంలో కలిసి పుష్ప గుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు.



# సీఎం నేతృత్వంలో అభివృద్ధి పరుగులు





**ఓజిలి, మేజర్‌న్యూస్:** గ్రామ పంచాయతీల బలోపేతమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో అభివృద్ధి వేగం పుంజుకుందని గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం అందించే ప్రతి రూపాయి ప్రజలకే దక్కేలా కృషి చేస్తామని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పేర్కొన్నారు. పల్లెపండుగ వారోత్సవాల్లో భాగంగా ఓజిలి మండలంలోని కురుగొండ గ్రామంలో తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ దార అంకయ్య ఆధ్వర్యంలో సీసీరోడ్ల ప్రారంభోత్సవ నిర్మాణం, జలజీవన్ మిషన్ కార్యక్రమ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథులుగా సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. వారికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ దార అంకయ్య ఆధ్వర్యంలో కనీవిని ఎరుగని రీతిలో మంగళ వాయిద్యాలతో కర్పూర హారతులతో భాజా భజంతరిలతో భారీ గజమాలతో పూల వర్షం కురిపిస్తూ భారీ ఎత్తున వారికి కానీ విని ఎరుగని రీతిలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు కలిసి వారికి ఘన స్వాగతం పలికారు డాక్టర్ దార అంకయ్య. సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం, జలజీవనమిషన్ కార్యక్రమాన్ని, సీసీ రోడ్లు, వారి చేతుల మీద ప్రారంభించారు. సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాట్లాడుతూ రోడ్లు లేని ప్రతి గ్రామంలోను సిమెంటు రోడ్లు ఏర్పాటుచేసేందుకు కృషిచేస్తామని కూటమి ప్రభుత్వంలో పల్లెల్లో నిత్యం పండుగ నెలకొనాలన్న సదుద్దేశ్యంతో సీఎం నారా చంద్రబాబునాయుడు గ్రామాల అభివృద్ధి కోసంకోట్లాది రూపాయలను కూటమి ప్రభుత్వం అందిస్తోందన్నారు. కురుగొండ గ్రామానికి మన కూటమి ప్రభుత్వ నేను ఎమ్మెల్యేగా రావడం కురుగంట గ్రామ అభివృద్ధికి కృషి చేయడం చాలా సంతోషంగా ఉందని తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ దార అంకయ్య ఆధ్వర్యంలో గ్రామం అభివృద్ధి చెందడం చాలా సంతోషంగా ఉందన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా తాను అహర్నిశలు శ్రమిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో అనుభవజ్ఞులైన చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండబట్టే పల్లె పండుగ విజయవంతమైందన్నారు. గ్రామాల్లో అభివృద్ధి అంటే రైతన్న బలపడాలి. ఉపాధి హామీ పనులతో అన్నదాతల జీవితాల్లో కొత్త వెలుగులు రావాలి. అదే కూటమి ప్రభుత్వ ఆశయం అన్నారు.

**సమస్యలు తెలుసుకునేందుకే 'పల్లెనిద్ర.. ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ**

సమస్యలు తెలుసుకునేందుకే పల్లెనిద్ర కార్యక్రమం చేపడు తున్నా మని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. గురు వారం రాత్రి ఓజిలి మండలంలోని కురుగొండ గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకు లు డాక్టర్ దార అంకయ్య ఆధ్వర్యంలో పల్లెనిద్ర కార్యక్రమం చేప ట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. కురుగొండ గ్రామంలో పల్లెనిద్ర చేశారు.

**30ఏళ్ల చరిత్రను తిరగరాశారు డాక్టర్ దార అంకయ్య : సుబ్రహ్మణ్యం**

30ఏళ్ల చరిత్రను కురుగొండ గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ దార అంకయ్య తిరగరాసారని మాజీఎంపీ సూళ్లూరుపేట నియోజక వర్గం ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ఎన్నో కష్టాలను ఎదుర్కొని సంక్షేమ కోసం కృషి చేస్తున్న డాక్టర్ దార అంకయ్యను ప్రత్యేకంగా అభినందించారు మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం. గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న డాక్టర్ దార అంకయ్యకు గ్రామంలోని గ్రామాభివృద్ధికి చేస్తామని నా కుమార్తె సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ కురుగొండ గ్రామాన్ని దత్తత తీసుకొని గ్రామాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తున్న ఆయన భరోసా ఇచ్చారు. నా కుమార్తె సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీకి ఘన స్వాగతం పలికిన కురుగొండ గ్రామ ప్రజలకు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు రుణపడి ఉంటామని ఆనందం వ్యక్తం చేశారు.

**ఎమ్మెల్యేకి కురుగోండ గ్రామస్తులు రుణపడి ఉంటాం:డాక్టర్ దార అంకయ్య**

ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యంకు కురుగొండ గ్రామ ప్రజలు, తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు రుణపడి ఉన్నామ దార అంకయ్య పేర్కొన్నారు. మా గ్రామానికి లక్ష రూపాయలు నిధులు ఇచ్చి గ్రామ అభివృద్ధికి ఈరోజు చేసినందుకు గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. కానీ విని ఎరుగని రీతిలో కురుగొండ గ్రామ అభివృద్ధికి కృషి చేసినందుకు మళ్ళీ ఎమ్మెల్యేగా మీకు అత్యదిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పద్మావతి, ఎంపీడీవో విజయలక్ష్మి,మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ,మండల ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్,గున్నం సేవ ట్రస్ట్ అధినేత తెలుగుదేశం పార్టీ నాయకులు గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి , కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు, తిరుపతి పార్లమెంటు బిసిసెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకట సుబ్బయ్య యాదవ్,విజయ్ భాస్కర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, ధనుంజయ రెడ్డి, రవీంద్రా రెడ్డి, సుధీర్ రెడ్డి, నాగి రెడ్డి, చెంచు కృష్ణయ్య, పెళ్ళాకూరు మండలం టీడీపీ సీనియర్ నాయకులు మురళి రెడ్డి, మండల ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులురెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు శ్రీనివాసులు, మహిళా అధ్యక్షురాలు దువ్వూరు పవిత్ర రెడ్డి, ముస్లిం మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్. ఖలీల్ భాషా, పురుషోత్తం రాజు, సుబ్రహ్మణ్యంరాజు, కోటేశ్వర రావు, నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.





జనం కోసమే
శ్రీ దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116